శ్రీసోమేశ్వరశతకము.

ఇది

కొడివఝ్ఝల వేంకటకవిగారిచే

రచియింపఁబడినది.

13585

ద్వితీయకూర్పు 1000.

శ్రీఆంధ్రప్రచారిణీ ముద్రాక్షరశాల,

నిడదవోలు.

1913.

[కాపీరైట్] [వెల రు. 0—1—0

శ్రీరస్తు.

శుభమస్తు — అవిఘ్నమస్తు.

శ్రీమద్రాజేశ్వరస్వామినే నమః.

శ్రీ సోమేశ్వర శతకము.

శ్రీనగజాకాంతసుసోమా
సురవరకోటీరనిఘృష్టసుపాదాంబుజా
దీనజనకల్పవృక్షా
మానితకవిటపురనాయక మహా సోమేశా. 1

క. కాళీహృత్సారసీహంసా
హేళీ శశిభక్తజనాళి హితసుమనాళీ
నాళీకసదృశపదశశి
మౌళీ కృపఁజూడుము మాకో మహా సో. 2

క. సురగరుడోరగయక్షే
శ్వరహరివిధిముఖనతాంఘ్రినీరజయుగళా
నిరుపమ సుగుణాన్విత శ్రీ
ధరకవిటపురీశ చంద్రధర సో. 3

క. స్మరహరపురహరభవహర
నరవరనుత ఋషభగమన నాగాభరణా
సురరిపుఘనపవనా మృగ
ధర కవిటపుకేశచంద్ర ధర సో. 4

క. వరతుహినగిరిజప్రాణే
శ్వరత్రిపురాంతక మహేశ శశివర్ణా దివా
కరలోచనాభ్ర కేశా
ధరకవిటపుకేశచంద్ర ధర సో. 5

క. గురుతరమగు నీగుణములు
స్థిరమతివర్ణింపనాది శేషునకైనన్
దరమౌనె నస్మత్కృపాకర
ధరకవిటపుకేశచంద్ర ధర సో. 6

క. ధరరథముసూర్యచంద్రులు
వరచక్రములయ్యె వేదవర్గహయంబుల్
సరవిగొని రిపులద్రుంచవె
ధరకవిటపుకేశచంద్ర ధర సో. 7

క. నీమాయదెలియతరమా
సామజవరదాబ్జజులకు సనకాదులకున్

కామాంధకారి సజ్జన
కామితఫలదాభ్రకేశ కవిటపురీశా. 8

క. ఈశానుత గిర్వాణగి
రీశా శుభకలిత పార్వతీశా భవభూ
తేశాంచిత చిత్ప్రకాశసం
కాశా సోమేశ యీశ కవిటపురీశా. 9

క. నిటలాక్ష నీకటాక్షం
బెటులలభించునని భక్తి నెడబాయక నే
తటుకుననిను చేపట్టితిఁ
గటకటనను బ్రోవు మీశ కవిటపురీశా. 10

క. మును [illegible]లవేషముచే
తను గోరవె కొండదానిదయగని ప్రేమన్
విను నీదు లఘుగోత్రం
బును వె[illegible]గ సిగ్గుగాదె భువి సో. 11

క. కాశీప్రయాగగయాపురు
దేశాదుల శ్రమలనొంది తిరుగుదురహా
లేశమును దనుప్పుంగోపల
నీశవినుం గానలేక యిల సో. 12

క॥ రవిచంద్రానలనేత్రా
భవహరసురవినుతిపాత్ర భవ్యచరిత్రా
భవజలధియానపాత్రా
భువికవిటపురీశ పంచముఖ సో. 13

క. సురలసురులుసుధకై మం
దరగిరికవ్వముగనబ్ధితగుకుంభముగా
నురగమును ద్రాచుగానిడి
తరువగ్రమింగితివి విషముదయ సో. 14

క. తనుగన్నతల్లిదండ్రుల
నినిశముపూజింపనట్టి యధముల కెందుక్
గనుపింపదయ్యమోక్షము
ధనదరమారమణమిత్రధర సో. 15

క తనశక్తికొలది ధర్మం,
బునుపరులను దెలియకుండ భూజనులకుదా
ఘనముగనర్పించినపా
వనముగు నీపథముజెందుభళి సో. 16

క. వినుపరుల కలిమిగనిదు
ర్జను డోర్వగ లేక దుఃఖజలధిమునుంగున్

దనువున రోగము లేకను
సనకాదిమునీంద్రసంస్తుత జయ సో. 17

క. ఇందుధర నీదు చరణ
ద్వంద్వము నాడెందమందు దగ నిల్పి సదా
నందముగా భజియించెద
నందుగ నను బ్రోవుకవిటపు సో. 18

క. ఎన్నాళ్లో పరుల వేడిన
సున్నాళ్లవును కోర్కెలెల్ల శుభగుణసాంద్రా
నిన్నాశ్రయించితిపుడు ప్ర
సన్నాననన్ను నేలు జయ సో. 19

క. అనుదినము సునీనామము
మనమున స్మరియింపుచుంటి మత్కామితముల్
ఘనముగ నీడేర్చెదవో
మునునీప్రియభక్తులట్లు భువి సో. 20

క. లింగాధవ త్రిపురాసుర
భంగా కరుణాంతరంగ భసితశుభాంగా
రంగాశ్రిత పదపంకజ
గంగాధర ధాపలింగ ఘన సో. 21

క. రుద్రాయత గాంభీర్యస
ముద్రానలతేజభక్తమునిసన్నుతని
ర్నిద్రాంచితదక్షమఖ
చ్ఛిద్రాభవ వీరభద్ర శ్రీ సో. 22

క. వం పంచాక్షరిమంత్రం
బసదుగపఠియించినాడ వానందముగా
సిరమైన నీపదంబుల
దరి జెందగనాపసోఁడ ధర సో. 23

క. సారముగల నీనామం
బారయగా బాల్యమందె యంటెను మదికిన్
సూరిజన వినుత నన్నిక
భూరికృపన్ బ్రోవుమయ్య భువి సో. 24

క. త్రిపురములు నీవు గెల్వగ
నపరిమితానంద భరితులై శాస్త్రా
ధిపుడాదిగసురవరులా
తపనులు నీమహిమమెచ్చి ధర సో. 25

క. మునునిన్ను జేరికొల్చిన
ఘనసురమునిభక్తవరులగాంచిపరంబుల్

పనిబూనినెమ్మొగి కావవె
ననుదయ బ్రోవంగదగదె నతి సో. 26

క. పలుమారునిన్ను నెమ్మది
దలపగకృపజూడవేమితలచితివ్రానే
నిల నేమితప్పు జేసితి
వలలితముగజెప్పవయ్యాజయ సో. 27

క. నిరుపేదకుధనమిచ్చిన
సరణినినీమహిమగన్న సద్భక్తులిలన్
పరమానందమునొందుదు
రరయగనంతతముమదినిహర. సో 28

క. మునుపార్వతిముంగటనా
వనమాలిచతుర్ముఖుండువాసవముఖులా
ఘనమృదుమృదంగలయ శ్రుతు
లను వేయ రెనటన వేళలను సో. 29

క. వల్లీప్రవాళనవసిత
పల్లవపదపద్మపరమభక్తవ్రజహృ
త్ఫుల్లజలజాతషట్పద
చల్లగనను బ్రోవవయ్యజయ సో. 30

క. రాకాసుధాకరానన
పాకారిప్రముఖవినుతపదసారసహా
రాకాశవాహినీనిభ
సాకల్యశరీరశ్రీశ సఖ సో. 31

క. అంభోదనాదవిలస
ద్గంభీరమహాట్టహాసకలితోజ్జ్వలసం
రంభులగుత్రిపురదైత్యుల
గుంభినిబడవేయువేసుగుణ సో. 32

క. లేదాయికకృపనాపై
వాదానంగీతనృత్తవాద్యవినోదా
కాదానీదర్శనమిల
నాదానందస్వరూపనతి సో. 33

క. రారామునిహృద్వనసం
చారామదదితికుమారచయమన్మథసం
హారాభవహరజగదా
ధారాఫణిహారచంద్రధర సో. 34

క. మేరుగిరినీదుకార్ముక
మారయరజతాద్రినీగృహంబై వెలయున్

వారక భిక్షుం బెత్తుట
ధారుణికారణమదేమునగ సో. 53

క. అష్టైశ్వర్యంబులు సం
తుష్టిగగలిగుండ నేమిటో చెనాసీకున్
ఇష్టముగుకూడుగుడ్డన
మష్టిగ నీకుంకు టేమిమహి సో. 63

క. తురగములుగజములుండగ
ధర వృషభము నెక్కి తిరిగెద వృనింతగ శ్రీ
కరరజితగిరి చెలంగగ
మరుభూములనుండ న్యాయమా సో. 37

క. హరనీనామాక్షరములు
ధరనాపదసంభవించు తరి నెవ్వారు సు
స్థిరమతిచే బఠియించిన
బుహాకష్టములు దొలగు బుధ సో. 38

క. వారిధిసతియగు గంగను
ధారుణి మోహించి మౌళిదాల్చి కులస్త్రీ
యౌరాజనదన గౌరిని
తీసిసిగ్గుపడ జేసితివి సో. 39

క. నినుసేవించెదనెప్పుడు
ఘనసంసారాబ్ధిఁదాట గమ్ముమదిలోనన్
నను పరునికీతిగాగను
గొనకనుదయజూడుమి యను గురు సో. 40

క. జంగమువేషముచేను
ప్పొంగుచుభక్తునింటపూజ్యుఁడుగానినే
భంగులభక్తికిమెచ్చితొ
సంగవె కైవల్యపదవిజము సో. 41

క. చిరితొండనిభక్తునిగన
నరమాంసముచండిభిక్షునడుపుమనంగా
నసుసుతునుసట్లుగజేయగ
స్థిరమాకైలాసమియనెశ్రీ సో. 42

క. కుమ్మరిగుండసుభక్తిగ
నెమ్మనిలోనమ్మియుండనిజమోహముతో
సమ్మధునమునకుజన్మము
సమ్మతిలన్సఫలమియువెజయు సో. 43

క. మడివేలుమాచదెప్పుడు
కడువేడుకనీప్రసాదగరిమముగనితా

పుడమినిభక్తిజరిపిన గ
తడయక కైలాసమిచ్చు వెదయు సో. 44

క. శ్రీచెన్నబసవడెప్పుడు
నీచరితము లెల్లభక్తి నియమాన్వితుడై
యాచంద్రతారకముగా
భూచక్రమునన్ రచించెబుధ సో. 45

క. నీనామామృతరసములని
నేనరుదురుభక్తితోడ నేమరక మదిన్
ధ్యాన ... సేయును వానికి
మానుగనిహపరములబ్బుమహి సో. 46

క. కరితురగరథభటావళు
లరయగధనధాన్యరాసు లాధనదునకున్
బరమార్థముగా జేరిచి
తిరిపెము లెత్తంగనేర్చితివి సో. 47

క. గిరిసుతకొఱకై వనమున
వరమునివేషంబు దాల్చి వసియింపగ నా
గిరిజకును నీకు మోహము
బరపినమరుగాల్పనాయమా సో. 48

క. వరదండకవనమున భా
సురతాపసకన్యకాళిఁ జూడఁగ జన న
త్తరి వారలు ప్రార్థింపఁగ
జెరఁబట్టుట నింతగావె శ్రీ సో. 49

క. మొండిగ పీడిగ దాపసి
దంశిగ మోహాంధ దానిఁ బ్రద్దే త్రేక్ష
బెండుపడి వేగఁ సురా
భాండములోఁ దాఁగి యుండవా సో. 50

క. హా! నిన్నుఁ జేరి భస్మా
సురుఁడంత నసాధ్యవరము సూటిగ నడుగన్
ధరనొసఁగి వానిచే తుది
పరిభవ మొందితివి ధర్మ కూ సో. 51

క. లింగస్వరూపమున వే
భంగుల నీజగమునందు ప్రబలుచుఁ బూజల్
పొంగుచుఁ గైకొని వరము లొ
సంగవె భక్తులకు ధనసఖ సో. 52

క. పరమానందముతో ని
ద్ధర నిను ప్రార్థింపు చుండ దయరాదా నెక్

శరణాగతవత్సలుఁడను
బిరుదేమాయెనో తలంపుమీ సో. 53

మారిజనవినుతచరితవి
దూరసూరాశారదాభ్రతులితశరీరా
ఘోరప సరబంధసింధు
తారకసనమునకు నిఁక బ్రోవఁదగ సో. 54

క. సారిమగ్జనకాసన
కీలిసరోభక్తసజ్జనాళీసుగుణో
ద్వేలీసదాశివాశశి
మాలీసనుతగుణజాడుమా సో. 55

క. సతతమునిను సేవించెద
హితమతిచేఁ బ్రోవుమీ మహీతలమున నా
గతిసినేయనిసమ్మితి
జాక్రిబ్బషదిదినుతాళి శ్రీ సో. 56

క. గంగాధరత్రిపురాసుర
భంగాకరుణాంతరంగభవభయహరసా

రంగధర నిన్ను మది ను
ప్పొంగుచుసేవింతుఁబ్రోవు భువి సో. 57

క. నమ్మితినినునెమ్మనమున
నిమ్మహి నను నెట్లుకరుణనే లెదవొ నే
రమ్ముల నెంచక నీభా
వమ్మున భవపాశనాశ నర సో. 58

క. నీలనిభకంఠ ననుదయ
నేలుమునీభక్తజనుల నేలినభంగిన్
జాలముసేయక నావన
మాలి సఖాపార్వతీశ మహి సో. 59

క. గజచర్మాంబరధర భా
వజదమనా రజితగిరినివాసపరేశా
గజముఖజనకా నినునే
భజియించెద గరుణజూడుమా సో. 60

క. పన్నగభూషణ నను నిం
కెన్నడు కృపజూచి కోర్కెలీడేర్చెదవొ

నెన్నుతి జేయుదునిలనా
పన్నశరణ్యాయటంచు వర సో. 61

క. విన్నపమాలింపుమి నీ
కన్నను మరిదిక్కుగానక సుధాకుణిలో
నిన్నా|శ్రయించితిని నను
కన్నడ సేయకనుగావగదె సో. 62

క. గంగాయమునాభారతు
లుంగలసినతావునందు లోలుండవై యు
ప్పొంగుచు జగతి వెలింగెదు
గంగాధరవ్యోమకేశ ఘన సో. 63

క. ఘనతనవద్వారపురం
బున| కుండలిసౌధమందు భూతల్పమునం
దునము క్తికాంతగలసిన
ఘనుండవు సోమేశ యూశ కవిటపురీశా. 64

క. నామములగువార లెల్లను
గురుతుగనీమాయిదొలగి గోవ్యంబుగ సు

స్థిరమైనపదవిగందురు
ధరకవిటపురీశచంద్ర ధర సో. 65

క. ఏసాధనలేకుండగ
నీసన్నిధి జేరగోరి నిర్మలదృష్టిన్
వ్యాసాదిమునులు సంస్కృతి
వాసనలనురోసి మనరె వర సో. 66

క. ద్వాదశమంత్రము దెలియక
వాదనలను జేయుచుండువారికినిలలో
లేదుసుమీ పరమార్థము
హాదలచితి ప్రకృతిమిథ్య యని సో. 67

క. కాయము శాశ్వతమనియల
కాయజమోహమునజెందికలియుగమందున్
బాయనిబంధంబులచే
నాయుష్పర్యర్థంబు జేతురహా సో. 68

క. షిరనీషణత్రయంబుల
బొరలుచుదామెవరో తెలియబోరుసుఖంబా

పరతత్వమెఱుగ లేకను
ధరక విటపుకీశ చంద్రధర సో. 69

క. తనుజన్మసమితి నెఱుగక
మనుజాధము లెల్ల నీదుమాయలలోన
న్మునుగుచు దేలుచునుందురు
ఘనరజితగిరీశయీశ కవిటపుకీశా. 70

క. తనలోన బ్రహ్మ మెఱుగక
వసభూములదిరిగి జ్ఞానవాసన లేమిన్
దినములు వృథగా బుత్తురు
ఘనతరసదసత్ప్రకాశక విటపుకీశా. 71

క. ధర దేవరాజబాంధవు
లరయంగను నెందఱైన యదిగనతరమా
మరియుంగ నేలఘుటము
స్థిరమని దెలియంగ లేరె శ్రీ సో. 72

క. దానముధర్మము జేయక
బూనిగడించినధనంబు పోలియునుతుదకా

మానవనాథులచోరుల
హీనులపాలైరమేశహిత సో. 73

క. తనుదానుపొగడుకొనుచును
వినయవిహీనతజెలంగివిబుధాళినితా
గనినిందజేయుకుజనుల
కనిశముశుభమొందులేదుహర సో. 74

క. తొమ్మిదితూటులఘటమిది
నమ్మినతుదకెంచిచూడనాశనమొందున్
ముమ్మాటికిమదిరోసితి
నిమ్మహినీదిక్కుగాంచితిక సో. 75

క. నీమూర్తిజూడదరమే
సామజవరదాబ్జజాతసాధులకైనన్
నేమానవాధముడనో
కామారిభజింపగలనెఘన సో. 76

క తనతాతతల్లిదండ్రులు
ధనమార్జనజేసికాలధర్మమునొందన్

తనుజూచుచుండిమదిచిం
తనుసేయుడుతానుబోవుతరి సో. 77

క. పలువిధములనేబలికిన
పలుకులునీమంత్రముగనుభావింపుము చే
తులచేజేసినదెల్లను
దలపుమునీపూజయంచుదయ సో. 78

క. సగుణమునిర్గుణమునునీ
దగురూపమటంచునమ్మితలచెదనిల సాం
పుగయోగదృష్టిచేతను
నగజాతహృదబ్జమిత్రనతి సో. 79

క. ఇలసంకల్పవికల్పం
బులులేవుపదార్థచింతబొందినపిదపన్
కలలోనగనుపదార్థం
బులబోలిచరించు జగము భువి సో. 80

క. మునుతల్లిగర్భవాసం
బునబుట్టిననాటగోలె బుధనిత్యారా

ధనసేయఁగ లేదెన్నడు
మనమునకృపజూచి బ్రోవుమా సో. 81

క. పామరుడజడుడనూర్ధుడ
నీమంబులు లేవివాడ నిరతము నేనీ
నామంబుదలచు చుండెద
కామితములు గలుగఁ జేయు ఘన సో. 82

క. పరికింపగజపతపములు
పరయగ నే జేయలేదు హరనిన్ను వినా
పరదైవతములనెన్నడు
స్మరియింపగ లేదు బ్రోవుడు సో. 83

క. తల్లివిదం డ్రివినీవని
యుల్లములో నమ్మినాడనుర్వీస్థలిపై
చల్లగ దయజూడుమునను
పల్లవమృదువికచచారుపద సో. 84

క. రాగద్వేషంబులచే
యోగము చెడిపోవుగానయోచింప పరి

త్యాగము జేసినవారికి
సాగును పరమార్థచింత జయ సో. 85

క. శివనీదు చరిత మెప్పుడు
ప్రవిమలమానసమునందు బట్టి సేయున్
భవజలధి దాటుటరుదా
భువికవిటపురీశనుతవిబుధ సో. 86

క. శివయోగులన లెనాకిల
సవికల్పసమాధిబూనశక్యము గాదే
ధనమూఢ చిత్తుడనుమా
ధవసఖకృపజూచి బ్రోవదగు సో. 87

క. అహరహము సేవించెడు
మహనీయులకబ్బు సుఖము మహినరయంగ
సంగ్రహహీనమూఢజనులకు
బహువిధముల పాట్లుబడిన భళి సో. 89

క. గిరిజాహృదబ్జభాస్కర
సరసిజభవవాసవాది సన్నుతచరితా
వరదాభవాబ్ధితరణా
ధరగవిటపురీశచంద్రధర సో. 88

క. ఆసదెగనాడ నేరక
చేసితిదుష్కృతములెల్ల జెప్పతరంబే
వాసిగనిను సేవించితి
బాసితి దోసములు గావుమా సో. 90

క. విన్నదికన్నదినీఁని
సన్నుతిసేయంగలేక సాధుజనంబుల్
కన్నుగవదెరువకనునీ
యున్నతపదమందగలరెసో సో. 91

క. తనకోపమె తనశత్రువు
తనశాంతమె యాదరింప దనచుట్టంబౌ
తనుజేయుధర్మమేగతి
తనదిక్కే నీవెగావదగ సోమేశా. 92

క. అతినీచునకును ద్రోహికి
నతికిల్బిష చక్రవర్తికతిమాంద్యునకున్
అతిపామరాళికెల్లను
గతియేదో తెలియలేనుగద సోమేశా. 93

క. నిఖిలమునీశనివెడిన
న్ముఖులొందుదురెపుడునీదుముక్తిపథంబున్

అఖిలాభిమానగులుచిర
సుఖపదవినిఁబొందలేరుసుమి సో. 94

క. సాంబసదాశివశంకర
అంబుధరాంధకవినాశయార్త శరణ్యా
లంబోదరజనకాస్వ
ష్టంబుగ నేనమ్మినానుజయ సో. 95

క. పురహరాంభవహరిసరివర
గరుడోరగసురవరాళికరుణాకర నీ
చరణాశ్రితులను జేసియు
చిరతరసత్పథమునియ్యవె శ్రీ సో. 96

క. మంతనమునమత్సఖుఁడగు
మంత్రినవేంకటసుమంత్రిమహానీయుండై
చింతనము జేసినీపథ
మంతలో జేకొనిమెచ్చితమా సో. 97

క. మంగళముపార్వతీప్రియ
మంగళమానీకునెపుడుమహాలింగేశా

మంగళము భక్తపాలన
మంగళముగ మమ్ము గావుమా సో.

క. జోజో హరవిశ్వంభర
జోజో మృగధర శరాబ్జ జో పరిపాలా
జోజో గౌరీనాయక
జోజో విశ్వేశ యీశ జో సో.

క. ధర తాడిమళ్ళకులంబు
దరయగ నధ్యాత్మనామకుడనవనీసురుడౌ
వరవేంకటకవి నేలును
ధరకవి విటపురీశ చంద్రధర సో.

క. శివనాడు స్వప్నమందున
నవిరళకృతి జెప్పుమనుచు నానతినియగా
వివరించి చెప్పినాడను
భువి నాతప్పులను గావు బుధసోమేశా.

ఇందు వెలసువారి గ్రంథములు.

వేంకటాచల శతకము. .. ... 0—1—0

హిందూ ధర్మము మారిన సంగ్రహ వ్యాఖ్యానము

భక్తి గీతలు. (సత్యాక్తి గీతలు) .. .. 0—౨—0

వలయువారు:—

తాడిపర్తి వెంకయ్యగారు,

సిద్ధిక్షేత్రాలు, కృష్ణా జిల్లా.

అని వ్రాయవలయును.